## ఘనంగా కాంగ్రెస్ నాయకునీ జన్మదిన వేడుకలు



జనవహిణి చిగురుమామిడి మండలం :- చిన్న ములుకనూర్ గ్రామశాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్ 38వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత నివాసంలో అక్కడ పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి ఆయనకు తినిపించి శాలువాలు కప్పి, బొకేలు జ్ఞాపికలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సన్నిహితులు, ముఖ్యకార్యకర్తలు అందరూ వచ్చి పూదరి వేణుగోపాల్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, నాయకులు వంగ కనకయ్య, చింతపూల నరేందర్, ఎనగందుల లక్ష్మణ్, చిటుమల్ల శ్రీనివాస్, సాంబారి బాబు, ఠాకూర్ నరేందర్ సింగ్, రెడ్డి యాదగిరి, కాంతాల మహిపాల్ రెడ్డి, పోటు మల్లారెడ్డిల గట్టు ప్రశాంత్, దిలీప్ సింగ్, పందిపెల్లి నవీన్, బండారుపెళ్ళి ఆంజనేయ గౌడ్, మహమ్మద్ షారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ శ్లాబ్ కూలి తీవ్రంగా గాయపడిన బాధితుని పరామర్శించి 20 వేల రూపాయలు సహాయం

### కేజేఆర్ ట్రస్ట్ అధినేత బిజెపి నాయకులు ఆనంద్ కృష్ణారెడ్డి



జిన్నారం జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- జిన్నారం మండల పరిధిలోని బొల్లారం లో బిల్డింగ్ శ్లాబ్ కూలి తీవ్రంగా గాయపడిన దీపాంకర్ దాస్ కాలు విరిగి ఈ ఎస్ ఐ హాస్పిటల్ చికిత్స పొందుతూ కాలు తీసేయడం జరిగింది.దీంతో బొల్లారం బీజేపీ పార్టీ టౌన్ అద్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మంగళవారం బాధితుని పరామర్శించి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టకూటి కోసం ఒరిస్సా నుండి బొల్లారం కు వచ్చి ప్రమాదం లో తీవ్రంగా గాయపడి కాలు పోగుట్టు కోవడం చాలా బాధాకరం.పేద ప్రజలకు సేవ చేయడం తన అదృష్టమని ఆయన అన్నారు.

## మెదక్ గడ్డపై కాషాయపు జెండా ఎగరడం ఖాయం - సంగారెడ్డి జిల్లా ఓబీసీ కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్



గుమ్మడిదల మండలం జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో మెదక్ గడ్డపై కాషాయపు జెండా ఎగరవేయడం ఖాయమని సంగారెడ్డి జిల్లా ఓబిసి కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలను ఉద్దేశిస్తూ గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన సంగారెడ్డి జిల్లా ఓబీసీ కార్యదర్శి చెన్నం శెట్టి ఉదయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. భారతదేశ గతిని మార్చిన ప్రధాని మోడీ గత పది సంవత్సరాలలో చేసిన అభివృద్ధికి రెఫరెండంలాంటిది అన్నారు. ప్రపంచ దేశాలు సైతం మోడీ జపం చేస్తున్నాయి అని మోడీ దేశ ప్రతిష్టను పెంచి అగ్రదేశాల సరసన నిలిపి మన దేశ కీర్తిని ఇనుమడింప చేశారు, అదేవిధంగా మోడీ నాయకత్వంలో దేశం బలంగా ఉందని ప్రజలు నమ్ముతున్నారు. మరోసారి దేశ ప్రధాని మోడీ కావాలని అదేవిధంగా మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్ రావు గెలవాలని పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీలకతీతంగా ప్రజలు ఓట్లు వేశారు. రఘునందన్ రావు గెలిస్తే మెదక్ పార్లమెంట్ పరిధిలోకి వచ్చే ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు అభివృద్ధి బాటలో ఉంటాయని అతను ప్రశ్నించే గొంతుకని తెలియజేశారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ రెడంకెల స్థానాలు గెలుచుకుంటుందని అందులో మెదక్ తప్పకుండా ఉంటుందని మెదక్ గడ్డపై బీజేపీ జెండా ఎగరబోతుందని ధీమా వ్యక్తం చేశారు.

## రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి



జనవహిణి చిగురుమామిడి :- పేదల పెన్నిధి దివంగత ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలు చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరు పుకున్నారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పలువురు నేతలు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దేశంలో టెలి కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలలో సంస్కరణలు తీసుకువచ్చి భారతదేశంలో సాంకేతిక విప్లవం తీసుకువచ్చిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కంది తిరుపతి రెడ్డి కొనియాడారు. డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత ప్రాముఖ్యతను గుర్తించి 18 ఏళ్లు నిండిన వయోజనులకు ఓటు హక్కు కల్పించారని, పరిపాలన వికేంద్రీకరణకు ప్రాధాన్యత నిస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చి నేరుగా గ్రామపంచాయతీలకే నిధులు అందే ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. ఇందిరాగాంధీ హత్య అనంతరం ప్రధాని పదవి స్వీకరించిన సమయంలో దేశంలో నెలకొన్న తీవ్రమైన అస్సాం తీవ్రవాదులు, కాశ్మీర్ తీవ్రవాదులు, పంజాబ్ తీవ్రవాదులతో సంప్రదింపులు జరిపి ఆయా రాష్ట్రాలలో ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలు జరిపించారని, తమిళుల సమస్య పరిష్కారం కోసం శ్రీలంకకు శాంతి పరిరక్షక దళాలను పంపించి,దక్షిణ ఆసియా దేశాలకు సహకారం అందించాడని,దేశం కోసం ఇద్దరు ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబం దేశానికి ఎనలేని సేవ చేసిందని దాసరి ప్రవీణ్ నేత తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికారప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, చిగురుమామిడి, చిన్న ములుకనూర్, సుందరగిరి, ముదిమాణిక్యం, ఇందుర్తి గ్రామశాఖల అధ్యక్షులు వంగ కనకయ్య, పూదరి వేణుగోపాల్ గౌడ్, ఎనగందుల లక్ష్మణ్, కుతుబ్దీన్, చింతపూల నరేందర్, మాజీ సింగల్ విండో చైర్మన్ చిటుమల్ల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు గట్టు ప్రశాంత్, నాయకులు పోలు శ్రీనివాస్, సాంబారి బాబు, గజ్జెల రాములు, గుజ్జుల తిరుమల్ రెడ్డి, అనువోజు బాలకిషన్, ఠాకూర్ దిలీప్ సింగ్, పోటు మల్లారెడ్డి, పందిపెల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం కార్మికులతోనే ఉంట కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

### - బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్




పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని బొల్లారం ఇండస్ట్రీ ఏరియా "రెడీ మిక్స్"లారీ ఓనర్స్ నవీన్ రెడ్డి, భరత్, దగ్గర కైఫ్ అన్సరీ, ఇన్సాన్ అన్సరీ అనే ఇద్దరు డ్రైవర్స్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది. డ్రైవర్స్ కైఫ్ అన్సరీ, ఇన్సాన్ అన్సరీ, కొన్ని అనివార్య కారణాలవల్ల డ్రైవర్స్ ఇద్దరు డ్యూటీ మానేయడం జరిగింది.రెడీమిక్స్ ఓనర్స్ నవీన్ రెడ్డి, భరత్, డ్రైవర్స్ ఇద్దరికీ వేత్తనం 70/- వేల రూపాయలు ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్స్ ని బెదిరించి పంపించేవాడు వాళ్లకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి ఎండి కైఫ్ అన్సరీ, ఇన్సాన్ అన్సరీ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన రెడీమిక్స్ ఓనర్స్ నవీన్ రెడ్డి, భరత్, దగ్గరికి వెళ్లి డ్రైవర్స్ కు రావలసిన వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్స్ ఒక్కొక్కరికి 35000/- రూపాయలు రాగా ఇద్దరికి కలిపి మొత్తం 70/-వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్స్ యండి. కైఫ్ అన్సరీ, ఇన్సన్ అన్సరి, మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతదేశ ఆరవ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి




జనవాహిని న్యూస్ (ప్రతినిధి )మే 21 :- మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ రోడ్డు చౌరస్తాలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహాన్నికి పూలమా లలు వేసి పలు రాజకీయ నాయకులు పాల్గొని దేశానికి రాజీవ్ గాంధీ చేసిన కార్యక్రమాలు వారు ప్రవేశపెట్టిన పథకాలు బీద పేద బడుగు బలహీన వర్గాల సమస్యలపై దృష్టి ఉంచి దేశంలో అందరికీ ఒకే రకమైన పాలన అందించాలని పేద ప్రజలకు కూడు గూడు గుడ్డ అని సమస్యపై కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చి మంచి పరిపాలన అందించింది ఇప్పుడు కూడా మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు కాక అనేక పథకాలు ప్రవేశ పెట్టబోతుందని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అధ్యక్షులు కే యం నారాయణ ఉమ్మడిగండీడ్ మండల మాజీ ఎంపీపీ శాంతి రంగ్య నాయక్ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వివిధ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణు గౌడ్ చంప బాయ్ పాండు నాయక్ కమతం శ్రీనివాస్ రెడ్డి మహమ్మదాబాద్ మాజీ సర్పంచ్ రామ్ లాల్ వివిధ గ్రామాల నాయకులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడంహా జరిగింది.

## ముగిసిన హెచ్.సీ. ఏ సమ్మర్ కోచింగ్ క్రికెట్ క్యాంప్



పెద్దపల్లి రామగిరి జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ :- హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్.సీ.ఏ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ మంగళవారంతో ముగిసింది. ఏప్రిల్ 20వ తేదీన గోదావరిఖని జీఎం కాలనీ స్టేడియంలో హెచ్.సీ.ఏ ఆధ్వర్యంలో కరీంనగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (కే.డి.సి.ఏ) వారు ఈ క్యాంపును నిర్వహించారు. నెలరోజులపాటు పెద్దపల్లి జిల్లా పరిధిలోని సుమారు 200 మంది అండర్-14, 16,19,23 క్రీడాకారులు క్రికెట్ లో మేలుకవలు నేర్చుకున్నారు. హెచ్.సీ.ఏ అధ్యక్షులు అర్శణపల్లి. జగన్మోహన్ రావు ఆదేశాలతో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆగమరావు క్యాంపు ముగింపులో పాల్గొని, క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేశారు. క్యాంపు నిర్వహణకు సహకరించిన క్యాంపు ఇన్చార్జ్ డి.కిరణ్ కుమార్ యాదవ్, కోచ్ ఎం. సుధేష్ లను జిల్లా అధ్యక్షులు ఆగమరావు అభినందించారు.

## కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్ లో పథకాలు పలువురు ప్రశంసలు - మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



మహబూబ్నగర్ జనవాహిని న్యూస్ (ప్రతినిధి కృష్ణ) మే 21 :- మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్కు చెందిన ఏ.సాన్వి చంద్ర వయస్సు(10) ఆరవ తరగతి చదువుతున్న అమ్మాయి కరాటే బ్లాక్ బెల్ట్ ఓపెన్ ఛాంపియన్షిప్ లో పథకాలు సాధించింది. ఈ చిన్నారి మలేషియా దేశంలో కరాటే ఓపెన్ ఛాంపియన్షిప్ లో కరాటేవిభాగంలో గోల్డ్ మెడల్, కుమితి విభాగంలో బ్రాంచ్ మెడల్ సాధించింది. ఈపథకాలే కాకుండా వేరే దేశాలలో కూడా పథకాలు సాధించిపెట్టింది. అతి చిన్న వయసులో క్రీడల పైన అటు చదువుల పైన సాన్వి చంద్ర విజయ వెనుక కటోర శ్రమతో పాటు అతని తల్లిదండ్రులు, కోచ్ పాఠశాల యాజమాన్యం ముఖ్య పాత్ర పోషించాయని తెలిపారు. రానున్న రోజులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.